# జంతువుల ఆర్థిక ప్రాముఖ్యత

## పట్టు సంవర్ధనం

1. పట్టు దారాల ఉత్పత్తి ప్రక్రియ?
జ. పట్టు సంవర్ధనం

2. చైనాలో పట్టు పరిశ్రమ ప్రారంభమైన కాలం?
జ. క్రీ.పూ. 2600

3. పట్టు పరిశ్రమలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం?
జ. జపాన్

4. పరిశ్రమల్లో పట్టువాడకాన్ని, పట్టు ఎగుమతిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం స్థాపించిన సంస్థ?
జ. కేంద్రీయ పట్టు పరిశ్రమ సంస్థ

5. మన దేశంలో పట్టుని ఉత్పత్తి చేసే ముఖ్య రాష్ట్రం?
జ. కర్ణాటక

6. మన రాష్ట్రంలో పట్టుని ఉత్పత్తి చేసే కేంద్రాలున్న జిల్లాలు?
జ. అనంతపురం, విశాఖపట్నం

7. పట్టు పురుగు శాస్త్రీయనామం?
జ. బొంబెక్స్‌మొరి

8. సీతాకోక చిలుక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు దాని రెక్కల అమరిక?
జ. రెక్కలు నిటారుగా ఉంటాయి

9. నాణ్యమైన పట్టు రకం?
జ. మల్బరి పట్టు

10. పట్టుమాత్‌లు పెట్టే గుడ్ల సంఖ్య?
జ. 300 నుంచి 500 వరకు

11. పట్టు గుడ్లను ఉపయోగించే ముందు దేనిలో ముంచుతారు?
జ. తక్కువ గాఢత కలిగిన సజల ఆమ్లంలో

SAKSHI

12. గొంగలి పురుగులు పట్టు మాత్‌లుగా మారేందుకు పట్టే సమయం?

జ. నెల / 30 రోజులు

13. పట్టు పురుగులో పట్టు గ్రంథులుగా మారే గ్రంథులు?

జ. లాలాజల గ్రంథులు

14. పట్టు పురుగులో నిర్మోచనం అంటే?

జ. పట్టు పురుగు పాత కవచాన్ని వదిలి కొత్త కవచాన్ని పొందడం

15. పట్టు పురుగు పెరుగుదల పూర్తి అయ్యేప్పటికి నిర్మోచనం ఎన్ని సార్లు చేస్తుంది?

జ. 4 సార్లు

16. పట్టు పురుగు కొకూన్‌ను ఏర్పరచుకునే దశ?

జ. ప్యూపాదశ

17. పట్టులో ఉండే ప్రొటీన్?

జ. ఫైబ్రోయిన్

18. కొకూన్ ఏర్పడిన తర్వాత గొంగలిపురుగు దేనిగా మార్పు చెందుతుంది?

జ. మాత్‌గా

19. మాత్‌గా మారిన గొంగలిపురుగు చేసే పని ?

జ. సంపర్కం చెంది గుడ్లను ఉత్పత్తి చేయడం

20. మాత్ జీవిత కాలం?

జ. 7 రోజులు

21. మూజీ ఈగ వేటిని సంహరిస్తుంది?

జ. పట్టు పురుగులను

22. పట్టు పురుగులో రూప విక్రయం జరిగే ప్రక్రియ?

జ. గొంగలిపురుగు- మాత్‌గా మార్పు చెందడం

23. టస్సార్ పట్టు వేటినుంచి లభిస్తుంది?

జ. తింధీరియా పాంపియా పట్టు పురుగు

24. పట్టుపురుగులో ఏ పెరుగుదల పెంపకం పూర్తిగా బయటే జరుగుతుంది?

జ. టస్సార్ పురుగుల పెంపకం

25. ఈరీపట్టు పురుగు(అట్టాకస్ సింథియా) నుంచి లభించే పట్టు?

జ. ఈరీ పట్టు

26. ఈరీ పట్టు పురుగు ఆహారం?

జ. ఆముదం, కసావా, బొప్పాయి, గులార్ ఆకులు

27. మూంగా పట్టు పురుగు శాస్త్రీయనామం?

జ. థియోఫిలా రెలిజియోసా

28. ఆకర్షణీయమైన రంగులు గల పుష్పాలు ఎప్పుడు వికసిస్తాయి?

జ. పగలు

29. రంగులేని, తియ్యని వాసనిచ్చే పుష్పాలు ఎప్పుడు వికసిస్తాయి?

జ. రాత్రి

30. అలంకరణ సామగ్రి, జోళ్లపాలిష్, కొవ్వొత్తులు, తోలు పరిశ్రమల్లో వేటిని ఉపయోగిస్తారు?

జ. తేనెటీగల మైనం

31. తేనెటీగల నుంచి తీసిన విషాన్ని ఏవ్యాధికి ఔషధంగా ఉపయోగిస్తారు?

జ. కీళ్లవాతం

32. సాంఘిక కీటకాలుగా గుర్తింపు పొందినవి?

జ. తేనెటీగలు

33. తేనెటీగలు ఏ జాతికి చెందినవి?

జ. ఏపిస్ జాతి

34. మగ తేనెటీగల పేరు?

జ. డ్రోనులు(200–300 వరకు)

35. కూలీ ఈగల సంఖ్య సుమారు?

జ. 20,000 నుంచి 60,000 వరకు

36. పుష్పాల నుంచి మకరందాన్ని సేకరించి తేనెను తయారుచేసేది?

జ. కూలీ ఈగలు

37. గుడ్లను మాత్రమే పెట్టేవి?

జ. రాణి ఈగ

SAKSHI

38. పోరాటానికి సిద్ధంగా ఉండి మచ్చిక చేయలేని ఈగలు?

జ. రాక్ తేనెటీగ

39. ఇండియన్ తేనెటీగలు ఉత్పత్తి చేసే తేనె?

జ. 2.5 నుంచి 4 కిలోలు

40. ఏపిస్ ఇండికా, ఏపిస్ డార్సేట అనేవి?

జ. తేనెటీగల జాతులు

41. రాక్ తేనెటీగలు ఉత్పత్తి చేసే తేనె?

జ. 25 నుంచి 100 కిలోలు

42. మనదేశంలో ఏ జాతి తేనెటీగలను మచ్చిక చేస్తున్నారు?

జ. ఏపిస్ మిల్లిఫెరా

43. తేనెపట్టులోని గదులను నాశనం చేసే కీటకం?

జ. వాక్స్‌మూత

44. లక్కను ఉత్పత్తిచేసే కీటకం?

జ. కెర్రియాలాక్ / లాసిఫర్ లాక్

45. లామినేటెడ్ పేపర్ బోర్డుల తయారీలో ఉపయోగించే పదార్థం?

జ. లక్క

46. ప్రపంచానికి కావాల్సిన లక్కలో ఎంతశాతం మనదేశం నుంచి ఉత్పత్తి అవుతోంది?

జ. 70 శాతం

47. కీటకాలను రసాయనాల ద్వారా చంపడాన్ని ఏమంటారు?

జ. రసాయన నియంత్రణ పద్ధతులు

48. డీడీటీ దేనికి ఉదాహరణ?

జ. క్రిమి సంహారకానికి

49. జీవశాస్త్రీయ నియంత్రణ పద్ధతి వల్ల ప్రయోజనం?

జ. చీడపురుగులను అదుపులో ఉంచడం

50. గొంగలిపురుగులను అదుపులో పెట్టడానికి ఉపయోగించేవి?

జ. టాకినిడ్ ఈగలు

51. నీటిలో నివసించే కీటకాలు లార్వాలను సంహరించుటకు ఉపయోగించేవి?

జ. చేపలు

52. ఫెరోమోన్‌ల ఉపయోగం?

జ. ప్రత్యుత్పత్తి జరిపించడానికి

53. చీడపురుగుల్లో ప్రత్యుత్పత్తి అంగాలను నశింపచేయడానికి ఉపయోగించే పద్ధతి?

జ. స్టెరిలైజేషన్

54. ఏ చెట్టు నుంచి తీసిన పదార్థాల ద్వారా కీటక నాశనులని తయారు చేస్తున్నారు?

జ. వేపచెట్టు

55. ఉప్పునీటి ప్రోటోజోవాలు?

జ. ఫొరామినిఫెరా, రేడియోలేరియా

56. ఉప్పు నీటి ప్రోటోజోవాల అస్థిపంజరాలు వేటిగా ఏర్పడుతాయి?

జ. ఓషన్ ఊజ్

57. రాయిలాంటి నిర్మాణాలతో అనేక కట్టడాల్లో వేటిని ఉపయోగిస్తారు?

జ. ఓషన్ ఊజ్

58. ఓషన్ ఊజ్ అంటే?

జ. ప్రోటోజోవాల అస్థిపంజరాలు

59. ఈజిప్ట్‌లోని పిరమిడ్లు ఏ పదార్థాలతో నిర్మించేవారు?

జ. ఓషన్ ఊజ్

60. ఆకురాయిలా మెరుగుపెట్టడానికి, పరిశ్రమల్లో వడపోత సాధనంగా ఉపయోగించేందుకు వాడేవి?

జ. ఓషన్ ఊజ్

61. కంటకాలనే నిర్మాణాల్లో వేటి అస్థిపంజరం తయారవుతుంది?

జ. స్పంజికల అస్థిపంజరాలు

62. కంటకాలు వేటి నుంచి తయారవుతాయి?

జ. $CaCO_3$, సిలికాన్, స్పాంజిన్ తంతువుల నుంచి

63. స్నానాది కార్యక్రమాల్లో ఉపయోగించేది?

జ. స్పంజికలు

SAKSHI

64. కృత్రిమ సంవర్థనం ద్వారా ఆహారాన్ని స్వీకరించే సముద్రజీవి?

జ. ద్వి కవాటుల(ఆయిష్టరు, ఆల్చిప్ప)

65. మొలస్కా కర్పరాలను వేటికి ఉపయోగిస్తారు?

జ. నాణేలు

66. ద్వికవాట కర్పర మొలస్కాల నుంచి లభించే అత్యుత్తమ ఆర్థిక విలువగల నిర్మాణం?

జ. ముత్యం

67. ముత్యాలు వేటి నుంచి లభిస్తాయి.

జ. పెరల్ ఆయిస్టర్

68. ముత్యంలో ఉండే రసాయనం?

జ. $CaCO_3$

69. ముత్యాలు సంవర్థనం చేయడం వల్ల ఏర్పడిన ముత్యాలు ఎలా ఉంటాయి?

జ. చిన్నదిగా ఉండి తక్కువ మెరుపుతో ఉంటాయి

70. చేపల్లో ఉండే కొవ్వు ఆమ్లాలు?

జ. పాలీ అన్‌సాల్యురేటెడ్ ఆమ్లాలు

71. ప్రకృతిలో ఎలకల జనాభాను శాస్త్రీయంగా సులువుగా అదుపులో ఉంచకలిగేవి?

జ. సర్పాలు

72. ఎలుకల నుంచి వచ్చే వ్యాధి?

జ. ప్లేగు వ్యాధి

73. సర్పాల విషానికి విరుగుడుగా పని చేసేది?

జ. యాంటి వెనమ్

74. సర్పాల పార్కు మనదేశంలో ఎక్కడ ఉంది?

జ. గిండి(మద్రాస్)

75. రష్యాదేశం నుంచి మనదేశంలోని భరత్‌పూర్‌కు వలసవచ్చే కొంగ?

జ. సైబీరియా కొంగ

76. పక్షులను వాటి వాతావరణాన్ని రక్షించే ప్రదేశం?

జ. శాంక్చ్యుయరీ

77. పక్షులకు కావాల్సిన వాతావరణాన్ని కృత్రిమంగా కల్పించడం?

జ. ఏవియరీలు

78. ఈగ గుడ్లను, లార్వాలను సంరక్షించే ఈగ?

జ. నర్సు ఈగ